వలసినది. చక్కని కావ్యము, అంతకన్న చక్కని నాటకము తయారు చేయడానికి ఎన్నో వీల్లు ఉన్నవి. అహల్యా మనోగతిని, ప్రవృత్తులను వ్యాఖ్యానించి, పాప-కళంక మంటని రసమూర్తినిగా చిత్రించవలసవుతుంది.

జైనభిక్షువు ఎవడో రచించినటుల ప్రచారంలో ఉన్న ధూర్తాఖ్యాన మనే నిబంధనంలో, ఇంద్రుడు గౌతమశాపంవల్ల శరీరమంతా స్త్రీ చిహ్నాలు కలిగి, తిరిగి దేవలోకానికిపోవడానికి సిగ్గుపడి ఆశ్రమ ప్రాంతాన తచ్చాడుతూండగా, బ్రహ్మాచారులు అవిచూసి చెడిపోతూండటం మూలాన, బలవంతాన అక్కడనుంచి ఆతన్ని తరిమివేశారని ఒకవిచిత్ర కల్పన ఉన్నది.

ఇలా చమత్కారాలు, ఉంటూంటవి వానికేమిగాని, అహల్య రాయిగా మారిపోయిందా, లేక రాయి అయిపోయిందా, అనేవిషయం విచారించతగినది. రామాయణంలో, మారిపోయినట్లుగాలేదు. గిరీశబాబు తననాటకంలోనూ, అలాగే తీసుకొన్నాడు-నవనవోల్లాసాలతో, ఎప్పుడూ విరిపూతలతో మాతృప్రేమ-మరందధారలవుతూండవలసిన మనసు, మోడై పోయింది, గుండె రాయై పోయింది, అని: పద్మపురాణంలో -'సా తతస్తస్య రామస్య పాదస్పర్శాన్మహాత్మనః, అభూత్స్వరూపా వనితా సమాక్రాంతా మహాశిలా' అనిరాయి అయిపోయినట్టుగా ఉన్నప్పటికీనీ, లక్షణార్థాన్నే తీసుకోవడం ఉచితం.

వాల్మీకి, ఇంద్రుడహల్యను అంటుపరచినది ఒకమారేనని ముక్తసరిగా వదలిపెట్టేశాడు: శతానందుడు గౌతముని ఔరసుడని- రామాయణోక్తం.

అహల్య యిన్ని చీకటితప్పులూ బుద్ధిపూర్వకంగా చేసిందా? అలా అని ఘట్టిగా అనడానికి వీలున్నదా? ఒకటి రెండుసార్లు ఓపికపట్టి ఊరుకుని, చివరకు, అంతకుముందల్లా లేనిది అప్పుడే ఏదో మహామోసంచుకు వచ్చినట్టు శాపాయుధం ఝళిపించిన గౌతముని చేతకు-సని అయిన అర్థంఉన్నదా?

శరమణిచాపముల్ వెలయ ♦ సొరగు నభ్రరథంబు నెక్కి భా
సురసురదుందుభుల్ మొఱయ ♦ సూరెల సూరులు సన్నుతింపఁగన్. 117

సీ. గంధర్వ లోకవంశ ♦ గాంధారపంచమ
బంధురగాంధర్వ♦పటిమఁ జూపఁ
జారణు లోకకేళి ♦ ఘోరణుల్ మీఱఁ గై
వారముల్ సారెకు♦సారెఁ జేయ
నచ్చర లోకచాయ ♦ హెచ్చుకోపుల మెచ్చు
లచ్చెరువొగాఁగ నా♦ట్యములు సలుప
సంయము లోకయిక్క ♦ సామ జయస్తోమ
నామాభిరామమం♦త్రములు బొగడఁ
తే. గీ. త్రిభువనైకాధిపత్యంబుఁ ♦ దెలుపఁజాలు
గొప్పముత్తెంపు జంపుల♦గొడుగునీడఁ
దరుణు లిరుగడఁ దెల్లచా♦మరలు వీవ
వెడలె జేజేలయెకిమీఁడు ♦ వేల్పువీడు. 118

కం. కనవులు మేసియు నని మొన
ననువులఁ బాసియు విరోధు ♦ లలయంగ యశో
వసువులగు వసువు లుజ్జ్వల
వసువులొలయ వెడలిరపుడు ♦ వాసవుమోలన్. 119

మ. కుడిగోత్రుల గుబ్బచన్నుగని సి♦గ్గుల్ గుల్కు డాకంటితో
నెడదా కీల్జడపాటుఁజూచి పులకల్ ♦ హెచ్చంగ ముప్పాన్నెప
చ్చడమొప్పన్ నెలవంకతోఁ గనకభా♦స్వన్నాగభూషాళితో
మృడులేతెంచిరి వేడ్కఁ బద్మభవునిన్ ♦ వీక్షింప జంభారితోన్. 120

తే. గీ. తరణికిరణంబు లచ్చర♦మెఱుఁగుఁబోండ్ల
మెఱుఁగుసొమ్ముల కొకవింత ♦ మెఱుఁగు వెట్ట
బారసూరులు సలిపిరి ♦ బారు సూరు
లాగమంబుల నుతియింప ♦ నాగమంబు. 121

కం. కదలికలఁ మలినంబై
కదలికలఁ బొరలువిచ్చు ♦ కర్పూరంపుఁ
కదలికల నవ్వు శశిపా
కదలిక యూరుజిగి తెలిజ♦గాచల్వ రుచిఁ. 51

కం. కుందనపువు గెంటెనపూ
వందంబున ముద్దు గుల్కు ♦ నంగన వలరా
మందిరము చంద మెన్నఁగ
సౌందర్యపు మూలబొక్క♦సం బన నమరున్. 52

కం. కుందనపుతగడొ బంగరు
కెందమ్మిదళంబొ మిసిమి ♦ కేతకిరేకో
చందురుమెకముపదంబొ య
నం దగు కందర్పునగరు ♦ నారీమణికిన్. 53

కం. కలదని కొందఱు లేదని
యిలఁ గొందఱుఁ బలుక రెంటి ♦ కీరట్టుగ న
చ్చెలికౌను మధ్యమస్థితి
మలయుచునుం డట్లుగాన ♦ మధ్యంబయ్యెఁ. 54

చ. నలువగురోమరాజి యమునా♦నదివారి తదీయవీచికా
వళి వళులయ్యె నందు సుడి ♦ వర్తులనాభి తదంతరీప మ
చ్చెలియనితంబబింబ మటు ♦ చేరువ గన్పడునట్టి రాజనం
బుల పోటకట్టులుఁ మఱియుఁ ♦ బోవఁగ నాగెటిచాలు నొప్పగుఁ. 55

సీ. తమ్మిమొగ్గలు గాదు ♦ తారావళీహృద్య
శృంగారభంగి నె♦సంగుకతన
గజకుంభములు గావు ♦ కంఠీరవేంద్రావ
లగ్నభంగ్యై కఖే♦లనమువలన
జక్కవకవ గాదు ♦ సరసల నెలవంక
లుంచంగ యోగ్యమై ♦ యుండుకతన

